# 15 పరిమాణం



**1. కింది బొమ్మలు చూడండి. పాలను ఏ పాత్రలతో కొలుస్తున్నారో చెప్పండి.**

రవి, రాజు, రమలు రోజూ వారి ఇళ్లలో 2 లీటర్ల పాలు పోయించుకుంటారు.

రవి ఇంట్లో పాలు పోసే రంగమ్మ

 తో 4 సార్లు పోస్తుంది.





రాజు ఇంట్లో వనజమ్మ

 తో పాలు 2 సార్లు పోస్తుంది.

రమ ఇంట్లో హుస్సేన్

 తో పాలు 8 సార్లు పోస్తాడు.





ముగ్గురికీ పాలు కొనుక్కునే విషయంలో
అనుమానం వచ్చింది.
ఇంతకీ ఎవరు పోసే పాలు సరిగ్గా ఉంటాయి?



**పై బొమ్మలు పరిశీలింపజేయండి. పాలను కొలవడానికి ఏయే అప్రమాణిక కొలతలను ఉపయోగించారో చర్చింపజేయండి.**

© SCERT not to be republished

## 2. ఆట ఆడండి.



© SCERT not to be republished

- ☆ ఈ ఆటను ఇద్దరు ఆడండి.
- ☆ మొదటగా ఒక పెద్ద బకెట్ నిండా నీరు తీసుకోండి. అలాగే ఒక చిన్న బకెట్టు, చెంబు, మగ్గు కూడా తీసుకోండి.
- ☆ మొదటగా ఒకరు చెంబు లేదా మగ్గుతో నీళ్లు నిండుగా తీసుకొని బకెట్‌లో పోయండి.
- ☆ తరువాత రెండవవారు కూడా పై విధంగా నీళ్లు నిండుగా తీసుకొని బకెట్‌లో పోయండి.
- ☆ ఇలా ఒకరి తరువాత ఒకరు చెంబు లేదా మగ్గుతో నీళ్లను బకెట్‌లో పోస్తుండాలి.
- ☆ ఇలా పోసిన నీరు కింద పడకుండా, బకెట్టు నుండి పొర్లిపోకుండా బకెట్‌ను నింపాలి.
- ☆ చివరగా ఎవరు పోసినప్పుడు బకెట్టులోని నీరు కింద పడకుండా పూర్తిగా నిండుతుందో వారు గెలిచినట్టు.



పై సూచనకు అనుగుణంగా ఆట ఆడించండి. బకెట్టు నింపడానికి కొలతలను అంచనావేయించండి. పిల్లలతో చర్చింపజేయండి.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

## అభ్యాస కృత్యాలు

1. ఇచ్చిన పాత్ర కన్నా తక్కువ నీరు పట్టే పాత్ర బొమ్మను గీయండి.



2. ఇచ్చిన పాత్ర కన్నా ఎక్కువ నీరు పట్టే పాత్ర బొమ్మను గీయండి.



© SCERT not to be republished

3. కింది పాత్రలలో పట్టే నీటి కొలతను బట్టి వాటికి వరుస సంఖ్యలు రాయండి.



బకెట్ [ ]



కుండ [ ]



జగ్ [ ]



మగ్ [ ]



గ్లాసు [ ]

అభ్యాస కృత్యాలు 1 నుండి 4 వరకు పిల్లలు సొంతంగా చేయడానికి సూచనలు అవగాహనపరచండి.

4.. దేనిలో ఎన్ని నీళ్లు పడతాయి? చెప్పండి. కొలిచి చూడండి.

 లో ఎన్ని  ల నీళ్లు పడతాయి. అంచనా వేయండి. కొలిచి చూడండి.

 లో ఎన్ని  ల నీళ్లు పడతాయి. అంచనా వేయండి. కొలిచి చూడండి.

 లో ఎన్ని  ల నీళ్లు పడతాయి? అంచనా వేయండి. కొలిచి చూడండి.

© SCERT not to be republished

పై వాటి ఆధారంగా కింది పట్టికను నింపండి.

ఎవరు సరిగా అంచనావేసారో చెప్పండి.

| క్ర.సం. | మీ మిత్రులు | ఊహించిన కొలత | కొలిచిన కొలత | అంచన సరిగా చేశారు / లేదు |
|---|---|---|---|---|
| 1. | | | | |
| 2. | | | | |
| 3. | | | | |
| 4. | | | | |

 సూచనలకు అనుగుణంగా పై అభ్యాసాలను పిల్లలు సొంతంగా చేసేలా అవగాహన కల్పించండి.